## బైక్‌ను ఢీకొట్టిన టిప్పర్...ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

**తాండూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** ముందుగా వెళ్లున్న బైక్‌ను వెనకనుంచి ఓ టిప్పర్ లారీ ఢీకొట్టడంతో ఓ యువకుడు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో బుధవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. యాలాల మండలం హాజీపూర్‌కు చెందిన కృష్ణ బుధవారం హైదరబాద్‌లో పరీక్ష రాయాల్సి ఉంది. అయితే, తాండూరు నుండి ఉదయం ట్రైన్‌కు హైదరాబాద్‌కు వెళ్లాలని కృష్ణ అదే గ్రామానికి చెందిన లాలప్ప బైక్‌పై మరో యువకుడు నరేష్‌తో కలిసి తెల్లవారు జామున తాండూరుకు బయలుదేరారు. తాండూరు పట్టణ సమీపంలోకి రాగానే కోడంగల్ రోడ్డు మార్గంలోని ఫ్లైఓవర్ సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద టిప్పర్ వెనకనుండి లాలప్ప బైక్‌ను ఢీకొట్టిం ది. ఈ ప్రమాదంలో లాలప్పకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటన స్థలంలోనే మృతిచెందాడు. కృ ష్ణ, నరేష్‌లకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు వారిని చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## 15వ తేదీ వరకు మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమం

**మేడ్చల్, ఆగస్టు 9. ప్రభాతవార్త :** భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈ నెల 9 నుండి 15వ తేదీ వరకు నిర్వహించే మేరీ మట్టీ మేరా దేశ్ కార్యక్రమాన్ని మేడ్చల్ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచ్‌లు నిర్వహించాలని మేడ్చల్ ఎంపిడిఓ పద్మావతి ఓ ప్రకటనలో కోరారు. అందులో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలోని ఏదో ఒక ప్రదేశంలో 10వ తేదీ ఉదయం 11 గంటలకు 75 మొక్కలను సామూహికంగా అందరూ ఒకేసారి నాటాలని పేర్కొన్నారు. అక్కడ జాయతీ గీతం ఆలపించి మట్టిని చేతిలోకి తీసుకుని పంచప్రాణ ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు. అదే విదంగా మొక్కలు నాటిన కార్యక్రమాన్ని 30 సెకన్ల వీడియో తీయాలని, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్వాతంత్ర్య సమరయోధులను, రిటైర్డ్ ఆర్మీ, నేవి, ఏయిర్‌ఫోర్స్ ఉద్యోగులను మాట్లాడించి వారిని సన్మానించాలని కోరారు.

## వీడ్కోలు పలకడానికి ఎయిర్‌పోర్టుకు పెద్ద సంఖ్యలో రావద్దు

### -శంషాబాద్ డిసిపి నారాయణ రెడ్డి సూచన



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి నారాయణ రెడ్డి

**శంషాబాద్ ఆగస్టు9,ప్రభాతవార్త :** విదేశాలకు వెళుతున్న విద్యార్థులు బంధువులకు వీడ్కోలు చెప్పడానికి పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు ఎయిర్‌పోర్టుకు రావద్దని శంషాబాద్ డిసిపి నారాయణ రెడ్డి సూచించారు.బుధవారం సాయంత్రం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...విదేశాలకు వెళ్తున్న వారికి వీడ్కోలు చెప్పడానికి పెద్ద సంఖ్యలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తరలిరావడం వలన ఎయిర్‌పోర్టులో ఇతర ప్రయాణీకులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఒక్క ప్యాసింజర్ వెనక ముగ్గురు లేదా నలుగురు మాత్రమే రావాలని నారాయణ రెడ్డి వివరించారు.శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుండి ప్రతిరోజు 70వేల మంది విదేశి ప్రయాణీస్తున్నారని వీరిలో 55వేల మంది దేశియ ప్రయాణీకులు కాగా 15వేల మంది విదేశి ప్రయాణీకులు ఉన్నారని వివరించారు.విదేశాలకుపై చదువుల కోసం ఉద్యోగాల కోసం వెళ్తున్న వారికి వీడ్కోలు చెప్పడానికి ఒక్కో ప్రయాణీకుడి వెంబడి 15,20 మంది మొదలుకొని 60మంది వరకు బంధుమిత్రులు వస్తుండడంతో ఇక్కడ తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కొంతమంది ప్రయాణీకులు ఫ్లైట్లు మిస్ అవుతున్నారని తెలిపారు.దాదాపు ప్రతిరోజు 60వేల నుండి 70వేల కార్లు టాక్సీలు వస్తున్నాయని దీంతో కూడా ట్రాఫిక్ సమస్య పెరిగి ప్రయాణీకులకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. విదేశాలకు వెళ్లే ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా ఉండడం కోసం ఒక ప్రయాణీకుడి వెంబడి నలుగురు మాత్రమే రావాలని నారాయణ రెడ్డి సూచించారు. విలేకరుల సమావేశంలో శంషాబాద్ ఏసిపి రామ్‌చంద్రరావు,శంషాబాద్ ఇన్స్‌పెక్టర్ ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కోటిరెడ్డి తనిఖీ



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
జిల్లా పోలీస్ కార్యాలయంలోని డిసిఆర్‌బి,క్లూస్ టీ,స్పెషల్ బ్రాంచ్,పే సెక్షన్, బడ్జెట్ సెక్షన్,రికార్డు రూమ్,స్టోర్ రూమ్ ,కామాండ్,కంట్రోల్ రూమ్,కమ్యూనికేషన్ ,కో ఆపరేటివ్ సెక్షన్,ఇన్వార్డ్ సెక్షన్,రిసెప్షన్ సెక్షన్‌లను బుధవారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ....పోలీస్ కార్యాలయంలోని పని చేసే పోలీస్ అధికారులందరూ సమయ పాలన కచ్చితంగా పాటించాలని విధులు నిర్వహణతో నిర్లక్ష్యం వహించకుండా ఫైల్స్ పెండింగ్ లేకుండా చూడాలి,ఎప్పటిపని అప్పుడే పూర్తి చేయాలన్నారు.ప్రతి ఒక్కరు పని చేసే కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిసిఆర్‌బి అధికారులు అన్ని రికార్డులను అప్డేట్ చేసుకోవాలని కామాండ్,కంట్రోల్ అధికారులు ఎప్పటికప్పుడు జిల్లా పరిస్థితులను తెలుసుకోవాలని జిల్లాలో ఏర్పాటు చేసిన సిసిటీవిల పైన నిఘా పెట్టాలన్నారు.ఎకక్డ అయినా సిసిటీవిలు పని చేయకపోతే వెంటనే వాటిని రిపేర్ చేయించాలని బడ్జెట్ పే సెక్షన్,డిపిఓ సెక్షన్ అధికారులు ,పోలీస్ సిబ్బంది నుండి వచ్చే ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టవద్దు,ఇతర అధికారులు కూడా తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఎస్పీ తెలిపారు.ప్రతి ఒక్క విభాగంలో పని చేస్తున్నా సిబ్బందితో ఎస్పీ మాట్లాడి వారి సెక్షన్‌కు సంబంధించిన పెండింగ్ ఫైల్స్ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎఓ జోతిర్మనీ ,జిల్లా వర్టికల్ మానిటరింగ్ డిఎస్పీ జానయ్య,డిఎస్‌బి ఇన్స్‌పెక్టర్ రాజు,డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ వెంకటేశం,ఆర్ఐ సూరప్ప నాయకుడు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నాళ్లీ ఈ నరకయాతన !

-అధ్వానంగా మారిన తాండూరు-తొరుమామిడి రొడ్డు
-పట్టించుకోని సంబంధిత అధికారులు, పాలకులు
-ఆందోళన వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు

**పెద్దేముల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
రొడ్డు గుంతలమయంగా మారడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. గత పది సంవత్సరాలుగా పెద్దేముల్ మండలంలోని ఇందూరు నుంచి ఆత్కూర్‌తాండా వరకు రొడ్డు గుంతలమయంగా మారి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రొడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి అందులో వర్షపు నిలవడంతో గుంత లోతు తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రతి యేటా ఎందరో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న సంబందిత అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడం దారుణమని ఆరోపిస్తున్నారు. పలుమార్లు పాలకులకు, అధికారులకు విన్నవించిన వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తాండూరు –తొరుమామిడి డబుల్‌రొడ్డు పనులకు గత ఎనిమిది సంవత్సరాల క్రితం శ్రీకారం చుట్టిన ఇంతవరకు పూర్తి స్థాయిలో పనులు జరగకపోవడం పాలకుల, సంబందిత అధికారుల నిర్లక్షమేనని పలువురు ఆరోపిస్తున్నారు. ఆది నుంచి తాండూరు – తొరుమామిడి రొడ్డు పనులకు ఆటంకం కలుగుతూనే ఉంది. ఒక వైపు అటవీశాఖ అధికారులు అనుమతులు ఇవ్వకపోవడం, మరోవైపు కాంట్రాక్టర్ చేసిన పనులకు బిల్లులు రాకపోవడం సదరు కాంట్రాక్టర్ చేతులెత్తేయడం తదితర సంగటనలు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం 80 నుంచి 90 శాతము పనులు పూర్తి అయిన అక్కడక్కడ మరమ్మత్తులు చేపట్టకపోవడంతో రొడ్డు గుంతలమయంగా మారి వాహనదారులకు, ఆయా గ్రామాల ప్రజలకు నరక ప్రాయంగా మారుతోంది, ఇప్పటికైన పాలకులు, సంబందిత అధికారులు స్పందించి రొడ్డు మరమ్మత్తులు చేపట్టెలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



ఇందూరు వద్ద దుస్థితికి చేరిన రొడు

# తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం

### -మంత్రి సబితాఇంద్రారెడ్డి



ప్రారంభిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి, తదితరులు

**మహేశ్వరం, ఆగస్టు 9, (ప్రభాతవార్త) :**
మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని అందుకు తగిన విధంగా కృషి చేస్తున్నామని మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు మంత్రి సబితాఇంద్రారెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో 20 లక్షల రూపాయలతో అండ్ గ్రౌండ్ డ్రైనేజీ , సీసీ రోడ్డు నిర్మాణానికి 15 లక్షల రూపాయలతో కాటమయ్య గుడి దగ్గర పార్ అభివృద్ధి పనులకు, 10 లక్షల రూపాయలతో కాటమయ్య గుడి దగ్గర సీఈస రోడ్డు పనులకు, అదేవిధంగా 9వ వార్డులో 10లక్షల రూపాయలతో కోటిరెడ్డి ఇంటి నుంచి పల్క రమేష్ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు 15 లక్షల రూపాయలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు, అదేవిధంగా 14 వవార్డులో 20 లక్షలతో శాలివాహన కమ్యూనిటీ భవన నిర్మాణం కొరకు, 20 లక్షల రూపాయలతో రజక సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా 19 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డు, తుక్కుగూడ మున్సిపాలిటీ 12వ వార్డులో 65 లక్షల రూపాయలతో నిర్మించిన జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో అదనపు తరగతి గదులను ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... 2 కోట్ల 4 లక్షల రూపాయల నిధులతో నేడు పలు కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో మహేశ్వరం నియోజకవర్గంలోని రెండు కార్పోరేషన్లు, మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవలే ముఖ్యమంత్రి కేసీఆర్ నియోకవర్గంలోని రెండు కార్పోరేషన్లకు, మున్సిపాలిటీలకు 150 కోట్ల భారీ నిదులు విడుదల చేశారని, ప్రజల తరుపున ముఖ్యమంత్రికి, మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాట్లు ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా 160 కోట్ల 90 లక్షలు మంజూరు చేశారన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు మెట్రో నిర్మాణానికి 6600 కోట్లతో చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడంతో రానున్న కాలంలో ఈ ప్రాంతం ఊహలకందని అభివృద్ధి జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో 11 కోట్లతో వివిధ కుల సంఘాల వారికి ఆత్మ గౌరవ భవనాలు నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గృహా లక్ష్మీ పథకం దరఖాస్తులను మున్సిపల్ కార్యాయాల్లో లేదా మండల పరిషత్ కార్యాలయాల్లో సమర్పించాలని, అర్హులైన వారికి 3 లక్షలు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాలిటీని సొంత నిధులతో అభివృద్ధి చేస్తా : మంత్రి



నాగారం మున్సిపాలిటీ 15వ వార్డులో అభివృద్ధి పనులకు ప్రారంభిస్తున్న మంత్రి చామకూర మల్లారెడ్డి

**కీసర,ఆగస్టు9,ప్రభాతవార్త:**
నాగారం మున్సిపాలిటీని సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.బుదవారం మున్సిపాలిటీ పరిధిలోని 3,5,7,13,14,15,16వ వార్డులలో 5 కోట్ల 5 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.వివిద వార్డులలో బిటి రోడ్లకు ఎల్ఆర్ఎస్ నిధులు 3 కోట్ల 47 లక్షలు,7వ వార్డు వెంకటాద్రినగర్ కాలనీలో ఎల్ఆర్ఎస్ నిధులు 14 లక్షలతో కాంపౌండ్ వాల్,13వ వార్డులో సిఎస్ఆర్ (రాంకీ) నిధులు 15 లక్షలతో సీసీ రోడ్డు,16వ వార్డు ఆర్అండ్‌బి నిధులు 15 లక్షలతో రాజ్‌సుఖ్‌నగర్ కాలనీలో సీసీ రోడ్డు,3వ వార్డులో జంతు జనన నియంత్రణ కేంద్రానికి సాదారణ నిధులు 43 లక్షలతో పనులు చేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులు నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ప్రజాప్రతినిధులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.ప్రజాప్రతినిధులు ప్రజల నమ్మకంతో పనిచేయాలన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆయన కోరారు.దశల వారిగా అన్ని వార్డుల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ రాజేంద్రకుమార్,డిఈఈ సుదర్శనం రఘు, మేనేజర్ చంద్రశేఖర్,శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి,కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్‌గౌడ్,గూడూరు సబిత ఆంజనేయులు,మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, గోక కళావతి,అన్నంరాజు లావణ్య శ్రీనివాస్,బదనాపురం శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్‌లో సీడీఎంఏ పమేలా నర్సరీల సందర్శన



ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో హరితహారం నర్సరీని సందర్శించిన సీడీఎంఏ పమేలా సత్పతి

**ఘట్‌కేసర్, ఆగష్టు 9, ప్రభాతవార్త:**
పట్టణంలో పచ్చధనాన్ని మరింత పెంపొందించాలని సీడీఎంఏ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్‌లో బుధవారం మున్సిపల్ పరిపాలనాశాఖ కమీషనర్, సంచాలకులు పమేలా సత్పతి పర్యటించారు. యాదాద్రి శ్రీలక్ష్మినరసింహ్మాస్వామి దర్శనం అనంతరం ఆమె ఘట్‌కేసర్ పట్టణానికి విచ్చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని హరితహారం నర్సరీ, రైల్వేకాలనీలోని నర్సరీలను ఆమె సందర్శించారు. సీడీఎంఏగా బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా ఇక్కడికి విచ్చేసిన సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ ఆమెకు పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. నర్సరీలలో పెంచుతున్న మొక్కలను సంరక్షించాలని, పట్టణంలో మొక్కలు నాటి పచ్చధనం పెంచాలని ఆమె సూచించారు. నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, నీటి లభ్యతపై ఆమె ఆరా తీశారు. సీడీఎంఏ వెంట మున్సిపల్ కమీషనర్ సాబేర్‌అలీ, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మేనేజర్ మర్రి అంజిరెడ్డి, కౌన్సిలర్ బర్ల శశికళ, పర్యావరణ ఇంజనీర్ రాజేశ్, వర్క్ ఇన్స్పెక్టర్ సన్నీ, మారుతీ, స్వచ్ఛసర్వేక్షన్ ఇంచార్జ్ యోగేశ్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, బిల్‌కలెక్టర్లు ఉన్నారు.

**నేడు మూడుచింతలపల్లి మండలంలో మంత్రి మల్లారెడ్డి పర్యటన**

**శామీర్‌పేట, ఆగస్టు 9, ప్రభాతవార్త :** మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించటానికి రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి పర్యటిస్తున్నట్లు మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హారికమురళీగౌడ్ పేర్కొన్నారు. గురువారం ఉదయం 8గంటల నుంచి 11.30వరకు మండలంలోని జగ్గంగూడ, కొల్తూర్, నారాయణపూర్, మూడుచింతలపల్లి, ఉద్దెమర్రి గ్రామాల్లో మంత్రి మల్లారెడ్డి పర్యటిస్తున్నారని అన్నారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని రైతువేధికలో కల్యాణ లక్ష్మి,షాదిముబారక్ చెక్కులను మంత్రి మల్లారెడ్డి పంపిణీ చేస్తారని ఆమె వివరించారు. దీనిలో మంత్రి మల్లారెడ్డితో పాటు జడ్పీచైర్మన్ ఎం. శరత్ చంద్రారెడ్డి పాల్గొననున్నట్లు వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొనటం జరుగుతుందని ఆమె వివరించారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె తాత్కాలికంగా విరమణ

-విధుల్లో చేరుతున్నట్లు ప్రకటించిన వైనం
-మంత్రి ఎర్రబెల్లి సూచనలతో నిర్ణయం
-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌కు విధుల్లో చేరుతున్నట్లు పత్రం అందజేసిన నాయకులు



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కలిసి విధుల్లో చేరుతున్నట్లు పత్రం అందజేసిన నాయకుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 9, ప్రభాతవార్త**
గత 34రోజుల నుంచి సమ్మెలోకి వెళ్లిన గ్రామపంచాయతీ వర్కర్స్ ఎట్టకేలకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇచ్చిన హామీ మేరకు తాత్కాలికంగ గ్రామపంచాయతీ వర్కర్స్ సమ్మెను విరమిస్తున్నట్లు గ్రామపంచాయతీ వర్కర్స్ నాయకులు,వివిధ కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లా వ్యాప్తంగ వివిధ మండలాల నుంచి గ్రామపంచాయతీ వర్కర్స్ చేరుకుని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ మేరకు తాత్కాలికంగ సమ్మెను విరమిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కలెక్టరేట్‌లో కలిసి విధుల్లో చేరుతున్నట్లు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగ గ్రామపంచాయతీ కార్మికులను ఉద్దేశించి వివిధ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచనల మేరకు తాత్కాలికంగ సమ్మెను విరమిస్తున్నట్లు, హామీ ఇచ్చిన విధంగ గ్రామపంచాయతీ వర్కర్స్,ఉద్యోగ,కార్మిక నిరవధిక సమ్మెను విరమిస్తున్నామన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ ఉద్యోగ,కార్మిక సంఘాల జెఎసి సిఐటియు, ఎఐటియుసి,టిజికెబియు, ఐఎఫ్‌టియు సంఘాల మద్దతుతో గ్రామ పంచాయతీ వర్కర్స్ సమ్మెలో పాల్గొనటం జరిగిందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగ డిమాండ్లను పరిష్కరించాలని ఆందోళనలు చేపట్టటం జరిగిందన్నారు. సమ్మె విరమించి వస్తే సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని సానుకూలంగ ఉన్నామని తెలియజేశారన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్యలతో పాటు ఆర్థికేతర డిమాండ్లు కారోబార్, బిల్‌కలెక్టర్లు, సహాయకార్యదర్శులుగా నియామకం, ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాధభీమా, గుర్తింపుకార్డులు, 8గంటల పని, వారాంతపు సెలవు, పండుగ సెలవులు లాంటి అనేకం సమ్మె విరమించిన వెంటనే తమ పరిధిలో పరిష్కరిస్తామని, ఆర్థిక పరమైన డిమాండ్ల జిఓ నెం.60 ప్రకారం వేతనాలపెంపు, పర్మినెంట్, రిటైర్‌మెంట్, బెనిఫిట్స్ డిమాండ్లను సిఎంతో మాట్లాడి సానుకూలంగ పరిష్కరిస్తామని ఈ హామీ మేరకు సమ్మెను తాత్కాలికంగ విరమించాల్సి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, పారిశుద్ధ్యం దృష్టిలో ఉంచుకుని ఆస్టు 9వ తేదీ నుంచి సమ్మెను విరమించి విధుల్లో చేరుతున్నట్లు, మంత్రి ఇచ్చిన హామీ మేరకు తాత్కాలికంగ సమ్మెను విరమిస్తున్నందున ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని తగు ఆదేశాలు ఇవ్వాలని కోరటం జరిగిందని కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నుంచి శివబాబు, పి.లక్ష్మయ్య,పోచయ్య, నరేందర్, సుగుణ, సిఐటియు నుంచి ఎన్.శ్రీనివాస్, ఎం.కిష్టప్ప, ఎన్.సబిత, సిహెచ్ యాదయ్య, కె. సుధాకర్, ఎం.ముత్యాలు, ఎం.సుధాకర్, యు.గిరిబాబు, ఎఐటియుసి నుంచి కె.జయచంద్ర, కె.జయలత, బి.నాగేశ్, బి.దాసు, సుజాత, మైసయ్య, మల్లేశ్, పలువురు గ్రామపంచాయతీ కార్మికులు,నాయకులు పాల్గొన్నారు.

# తాండూరులో శాంతిభద్రతలు గాలికి .!

-అనుమతులు లేకుండానే ర్యాలీలు.!
-బిఆర్ఎస్ నేత పుట్టిన రోజు ర్యాలీలో అపశృతి
-జనరేటర్ ట్రాలీ కింద పడి బాలుడికి తీవ్రగాయాలు
-పరిస్థితి విషమం, హైదరాబాద్ తరలింపు
-పోలీసుల తీరుపై పెరుగుతున్న విమర్శలు .!



పోలీస్‌స్టేషన్ ముందు బాధితులు

**తాండూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరులో పోలీసు శాఖ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారా.. లేదా .. అనుమానాలకు తావిస్తుంది. తాండూరులో శాంతిభద్రతలను గాలికి వదిలేసినట్లు కనిపిస్తుంది. అసలు పోలీసులు శాంతి భద్రతలను కాపాడుతున్నారా లేక ప్రజాప్రతినిధులకు తొత్తులుగా మారుతున్నారా అంటూ పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. గతంలో పోలీసుల తీరుపై రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు కూడా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అయితే మంగళవారం రాత్రి తాండూరులో చోటుచేసుకున్న ఓ సంఘటన తీవ్రచర్చనీయాశంగా మారింది. ఓ బిఆర్ఎస్ నాయకుడు తన పుట్టిన రోజును పురస్కరించుకొని ఎలాంటి అనుమతులు లేకుండానే పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో అపశృతి చోటుచేసుకోవడంతో ఓ బాలుడి ప్రాణాల పైకి వచ్చింది. ర్యాలీలో ఏర్పాటు చేసిన జనరేటర్ ట్రాలీ కిందపడి బాలుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని పాతతాండూరుకు చెందిన బిఆర్ఎస్ నాయకుడు అబ్రార్ లాల తన జన్మదిన వేడుకల సందర్భంగా హైదరాబాద్‌కు నుండి పంజాగుట్ట ఫయాజ్‌ను ఆహ్వానించారు. మంగళవారం రాత్రి ఆయనకు స్వాగతం పలికేందకు పట్టణంలోని విలియమూన్ చౌరస్తా నుండి సౌండ్ సిస్టమ్‌తో ర్యాలీ చేపట్టారు. ట్రాక్టర్‌కు అనుసంధానంగా జనరేటర్ ట్రాలీనీ కూడా ఏర్పాటు చేసుకున్నారు. అయితే, పట్టణంలోని రహెమత్ నగర్‌కు చెందిన మునావర్ కుమారుడు రెహాన్(14) చౌరస్తావైపు సైకిల్‌పై వెళ్తుండగా ర్యాలీలో సౌండ్ సిస్టమ్ కోసం ఏర్పాటు చేసుకున్న జనరేటర్ ట్రాలీ కింద పడిపోయాడు. ట్రాలీ రెహాన్ పైనుంచి దూసుకువెళ్లడంతో తీవ్రగాయాలపాలయ్యాడు. వెంటనే స్థానికులు బాలుడిని చికిత్సనిమిత్తం స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు బాలుడి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. మరోవైపు బాధిత కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్ వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. జరిగిన ఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, తాండూరు పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్లపై ఫ్లెక్సీలు, బ్యానట్లు ఏర్పాటు చేస్తూ తీవ్ర దుమారం రేపుతున్నారు. ఇందిరాచౌక్‌లో వాటర్ ఫౌంటేన్ చుట్టూ పెద్ద పెద్ద ఫెక్సీలు ఏర్పాటు చేయడంతో ఎటువైపు నుండి ఏప్రమాదం ముచుకొస్తుందో అన్నట్లు కనిపిస్తుంది. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. అదేవిధంగా శాంతిభద్రతల విషంలో అది. కారులు శ్రద్ధ వహించాలని, అనుమతులు లేకుండా ర్యాలీలు, డిజెలు ఏర్పా టు చేస్తున్నవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# గృహాలక్ష్మీ పథకం నిరంతర ప్రక్రియ

-అసత్య ప్రచారాలు నమ్మరాదు
-ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్,అగష్టు 9ప్రభాతవార్త**
గృహాలక్ష్మీ పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని,ధరఖాస్తుల విషయంలో ప్రతిపక్షాలు,కొన్ని పత్రికలు చేసే అసత్య ప్రచారాలకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇండ్లు లేని నిరుపేదల కోసం ఖాళీ స్థలం ఉండి సొంత ఇల్లు నిర్మించుకోవడానికి రూ.3లక్షలు ఆర్థిక సహాయం అందించే గృహాలక్ష్మీ పథకం కోసం ధరఖాస్తుదారులు ధరఖాస్తు చేసే విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.గ్రామ కంఠంలో ఉన్న పాత ఇల్లు,స్థలాలకు కానీ దస్తావేజు పేపర్లు ఉండవని, ఇందుకుగాను ఇంటి నెంబర్ ఉన్న సరే లేకున్నా ఖాళీ స్థలం ఉన్నా ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు.గృహాలక్ష్మీ పథకానికి గడువు అయిపోయిందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ధరఖాస్తుదారులు తమతమ ప్రజాప్రతినిధులతో జిల్లా కలెక్టర్‌కు ధరఖాస్తులు పంపించవచ్చన్నారు.ఇది నిరంతర ప్రక్రియ,ప్రతి నియోజకవర్గానికి ప్రస్తుతం మొదటి దశలో మూడు వేల ఇండ్లు పూర్తి కాగానే రెండో దశలో ఇచ్చే గృహాలక్ష్మీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఇందుకుగాను ఇండ్లు లేని పేదలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

దశల వారిగా అర్హులైన పేదల ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఎం తో ప్రతిష్టాత్మకంగా గృహాలక్ష్మీ అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పక్షాలు,కొన్ని పత్రికలు చేసే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దన్నారు.

## అవుశాపూర్ గ్రామాన్ని సందర్శించిన జూనియర్ పంచాయతి కార్యదర్శులు



.అవుశాపూర్ గ్రామాన్ని సందర్శించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో సర్పంచ్ వై. కావేరి.

**ఘట్‌కేసర్‌రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** అందరి సహకారంతో రెండుసార్లు ఉత్తమ పంచాయతీగా అవార్డు లభించిందని అవుశాపూర్ గ్రామ సర్పంచ్ వై. కావేరి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామాన్ని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ఎంపికైన ఉద్యోగులు దాదాపు 40 మంది బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, పరిపాలన విధానాన్ని శిక్షణ నిమిత్తం వచ్చిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు వివరించారు. సర్పంచ్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ఎంపికైన వారు తమ గ్రామంలో పర్యటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ, పంచాయతీ కార్యదర్శి సునీత, ట్రైనింగ్ జూనియర్ పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, ఆగస్టు9, ప్రభాతవార్త:** సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుదవారం మున్సిపల్ పరిధి లోని 17వ వార్డు రవీంద్రనగర్ కాలనీలో మున్సిపల్ సాదారణ నిధులు 2.80 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను నాణ్యతతో వేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. వేగంగా పనులు చేపట్టి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు.

## తిమ్మాయిపల్లిని సందర్శించిన అదనపు కలెక్టర్



తిమ్మాయిపల్లి గ్రామంలో వైకుంఠధామంను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య

**కీసర, ఆగస్టు9, ప్రభాతవార్త:** తిమ్మాయిపల్లి గ్రామాన్ని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య బుధవారం సందిర్శించారు. గ్రామంలో వైకుంఠధామం, నర్సరీ, మెగా ప్లాంటేషన్, క్రీడా ప్రాంగణంను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి జానకిరాం, డిఈఓ దేవ సహాయం, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్, సర్పంచ్ పిడిశెట్టి పెంటయ్య, ఎంపిడిఓ లక్ష్మీవత్సల, ఎంపిఒ వినితరెడ్డి, పంచాయతీ కార్యదర్శి అమీన్, ఎంపిటిసి ప్రమీల, ఉపసర్పంచ్ తాళ్ల భాగ్యమ్మ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కండ్లకోయలో బిటి రోడ్డు పనులు ప్రారంభం



కండ్లకోయలో రోడ్డు నిర్మాణ పనులకు పూజ నిర్వహించిన నాయకులు

**మేడ్చల్, ఆగస్టు 9. ప్రభాతవార్త :** కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ఇటీవల శంఖుస్థాపన చేసిన బిటి రోడ్డు నిర్మాణ పనులు గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయలో ప్రారంభించారు. రూ 2.75 కోట్ల నిధులతో కండ్లకోయ నుండి గౌడవెల్లి వరకు బుధవారం ప్రారంభమైన ఈ రోడ్డు పనులకు నాయకులు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి సహకారంతో చేపడుతున్న పనులతో గుంతల రోడ్డు బాధ తీరనుందని ఈ సందర్భంగా పలువురు నేతల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాములు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, గౌడవెల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రాజమల్లారెడ్డి, కృష్ణాగౌడ్, వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

**-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**

**పూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి పేర్కొన్నారు. సంవత్సర తనిఖీల్లో భాగంగా బుధవారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్‌గోముల్ పోలీస్ స్టేషన్ జాతీయ రహదారిపై ఉన్నందున రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఉందని, వాటిని నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పోలీసు యంత్రాంగం పనితీరు మెరుగు పడడంవల్ల శాంతిబద్రతలు అదుపులో ఉన్నాయని వివరించారు. సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, బాల నేరస్తుల అదుపుకోసం గ్రామాల్లో పోలీసు కళాబృంధాలచేత ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. డ్రంక్‌అండ్‌డ్రైవ్ చేపట్టడంవల్ల ప్రమాదాలు తగ్గాయని వివరించారు. చెన్‌గోముల్ పోలీసుల పనితీరు బాగుందని కితాబిచ్చారు. జిల్లాలో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి, సిఐ వెంకట్ రామయ్య, ఎస్ఐ గిరి పోలీస్ సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.



చెన్‌గోముల్ పోలీస్‌స్టేషన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి తదితరులు

# వ్యవసాయ గణన మూడు దశలలో నిర్వహణ

**-రాష్ట్ర అర్థ గణాంక శాఖ,సంయుక్త సంచాలకులు సౌమ్య**

**-మేడ్చల్ కలెక్టరేట్‌లోని సిపిఓ కార్యాలయంలో సమావేశం**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అర్థగణాంక,సంయుక్త సంచాలకులు సౌమ్య,పాల్గొన్న జిల్లా సిపిఓ, పలువురు అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 9, ప్రభాతవార్త** వ్యవసాయ గణన ప్రతి ఐదు ఏళ్లకు ఓసారి మూడు దశలలో నిర్వహించటం జరుగుతుందని రాష్ట్ర అర్థ గణాంక శాఖ,సంయుక్త సంచాలకులు సౌమ్య పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సిపిఓ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న జెడి సౌమ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఈ గణన జిల్లాలో 2021-22ను ప్రామాణిక సంవత్సరంగ తీసుకుని నిర్వహించటం జరుగుతుందన్నారు. వ్యవసాయ గణన సమాచారంను రాష్ట్ర స్థాయిలో అభివృద్ధి ప్రణాళికలకు సాంఘీక, ఆర్థిక విధాన రూపకల్పనకు, రాష్ట్ర ప్రాధాన్యతల ఏర్పాటు కొరకు అనేక స్థాయిలో ఉపయోగిస్తారని అన్నారు. కమతముల స్వరూప స్వభావంల వారీగ పరిమాణ తరగతుల వారి కమతముల సంఖ్య, వాటి విస్తీర్ణం, భూవినియోగం, వనరుల వారి నీటి పారుదల విస్తీర్ణం, కౌలు వివరాలు వంటి సమాచారం తగిన ఫార్మట్లలో స్మార్ట్ ఫోన్, టాబ్లెట్, ల్యాప్‌టాప్,పర్సనల్ కంప్యూటర్ వంటి డిజిటల్ పరికరాల ద్వారా సేకరించి కమతముల స్వరూప స్వభావములను నమోదు చేయాలని సూచించారు. సామాజిక వర్గాల వారీగ సేకరించి తద్వార అభివృద్ది ప్రణాళికలు, సామాజిక ఆర్థిక విధానం తయారు చేయటానికి రాష్ట్ర స్థాయిలో ఉపయోగపడుతుందన్నారు. సమీకృత సమగ్ర జాతీయ వ్యవసాయ గణన అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ జాతీయ స్థాయిలో గణన క్రోడీకరించి భారత ప్రభుత్వం ద్వారా విడుదల చేయనున్నట్లు ఆమె వివరించారు. ప్రాముఖ్యత గల సమాచారంను సమగ్రంగ సేకరించాలని, మండల స్థాయి అధికారులకు, డివిజన్ స్థాయి అధికారులను సిపిఓ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సిపిఓ మోహన్‌రావు, సిపిఓ కార్యాలయ, పలువురు వ్యవసాయ, అర్థగణాంగ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

**యాచారం, ఆగస్టు 9 ప్రభాతవార్త** గృహలక్ష్మి పథకానికి సంబంధించి ధరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించినా అధికారులు ధరఖాస్తులు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ముందు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి ఈ నెల 8, 9, 10 తేదీలలో ధరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ క్రమంలో అర్హత కలిగిన పేద ప్రజలు ధరఖాస్తులు చేసుకునేందుకు తహసీల్దార్ కార్యాలయానికి రాగా సంబంధిత అధికారులు ధరఖాస్తులు తీసుకోవడం లేదని, మాకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారన్నారు. తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ ఛాంబర్ ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం ఎన్నికల పేరుతో డ్రామాలాడుతుందే తప్ప మరొకటి కాదనేది స్పష్టమవుతుందని ఆయన ఆరోపించారు. గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తులు చేసుకోవడానికి కనీసం 30 రోజుల గడువు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు పుష్ప, మాజీ వైస్ ఎంపిపి శ్రీమన్నారాయణ, ధర్మన్నగూడ ఉప సర్పంచ్ పండుచారి, సిఐటియు మండల కన్వీనర్ చందునాయక్, అరుణ, జంగయ్య, వినోద్‌కుమార్, యాదయ్య, వేణాచారి, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చదువుకునే విద్యార్థులకు సౌకర్యాలు చూడటం మన బాధ్యత

**- టీపీసీసీ రాష్ట్రష ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**

**- 1500 మంది విద్యార్థులకు, 4500 మంది వికలాంగులకు ఉచిత బస్సు పాసులు**



విద్యార్థులకు బస్సు పాసులు అందజేస్తున్న వీర్లపల్లి శంకర్, తదితరులు.

**షాద్‌నగర్, ఆగస్టు 9, (ప్రభాతవార్త) :** నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతో మంది పేద విద్యార్థులు చదువుల కోసం పట్టణాలకు వస్తుంటారని, అలాంటి వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతోనే కాంగ్రెస్ పార్టీ తరుపున తన వంతుగా ఉచిత బస్సు పాసుల సౌకర్యాలు కల్పించడం జరిగిందని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 1500 మంది విద్యార్థులకు, 4500 మంది వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాలలో సుమారు 500 మంది విద్యార్థులకు బస్సు పాసుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి బస్సు పాసులను అందజేశారు. అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ.... చదువుకునే విద్యార్థులకు ఏదైనా చేయాలనే సంకల్పంతోనే వారికి తన వంతు సహాయంగా ఈ బస్సు పాసుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నారని, వారు చదువుల కోసం పట్టణానికి రావడం జరుగుతుందని, ఈ సమయంలో బస్సు పాసులు లేక ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకొని తన వంతుగా ఈ సహాయం చేయడం జరిగిందని అన్నారు. అనంతరం వీర్లపల్లి శంకర్ విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడి వారిలో నూతనోత్సహాన్ని నింపారు. పలువురు విద్యార్థులు వీర్లపల్లి శంకర్‌తో మాట్లాడి తమ ఆనందాన్ని తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, కార్మిక నాయకుడు రఘు, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్, వర్కింగ్ ప్రసిడెంట్ సుదర్శన్, ఎలికట్ట ఎంపీటీసీ శ్రీశైలం, షంషీర్‌ఖాన్, శబద్దీన్, జితేందర్‌రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, మహిళా నాయకురాలు నాగమణి, ఎస్టీ సెల్ తాలూకా అధ్యక్షుడు శ్రీను నాయక్, యూత్ కాంగ్రెస్ ఖాదీర్, కృష్ణారెడ్డి, ముబారక్, అందె శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా సుధీర్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక



గౌడ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన నిమ్మగూడెం సుధీర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న సభ్యులు

**రంగారెడ్డి జిల్లా ప్రదినిధి, ఆగస్టు 9, ప్రభాతవార్త:** గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా మహేశ్వరానికి చెందిన నిమ్మగడెం సుధీర్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎర్రపల్లి ప్రభాకర్‌గౌడ్, కోశాధికారిగా అయిల్ల రాజేందర్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సుధీర్‌గౌడ్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో మహేశ్వరం మండల గౌడ సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నదుకు గౌడ కుల పెద్దలకు అయన ధన్యవాదాలు తెలిపారు. గౌడ సామాజిక వర్గానికి ఎల్లవేలల్లో అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. అందరి సహకారంతో గౌడ సంక్షమ సంఘాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతానని అన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వర్కల యాదగిరిగౌడ్, నర్సింహ్మగౌడ్, దర్శన్‌గౌడ్, పార్వతాలుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించాలని విజ్ఞప్తి

**-తహసీల్దార్ కృష్ణకు నేతల సన్మానాల వెల్లువ**



ఘట్‌కేసర్ తహశీల్దార్ కృష్ణను సన్మానిస్తున్న మున్సిపల్ వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను అందించి సమస్యల పరిష్కారం చేయాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి కోరారు. ఘట్‌కేసర్ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కృష్ణను , నాయబ్ తహశీల్దార్ భాస్కర్‌రెడ్డిలను బుధవారం పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు శాలువాలతో సన్మానించి పూలమొక్కలను అందజేశారు. గతంలో రెవెన్యూ సేవలు సక్రమంగా అందక ప్రజలు ఇబ్బందులు పడ్డారని భూముల సమస్యలకు తగిన పరిష్కారం చూపించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ బండారి అంజనేయులు, కోఆప్షన్‌సభ్యులు ఎస్.కె.శౌకత్‌మియా, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, నాయకులు బర్ల హరిశంకర్, కందకట్ల మాధవరెడ్డి, సత్యనారాయణ, మండది శ్రీనివాస్‌రెడ్డి, బొట్టు కృపానిధి, మురళీ, సిరాజుద్దిన్, యాదగిరి, సుధాకర్, సిరాజ్, నంబియార్, కుమార్, మోహన్‌రెడ్డి, రఘు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**టిడిపి ఆధ్వర్యంలో :** తెలుగుదేశంపార్టీ నాయకులు తహశీల్దార్ కృష్ణను శాలువాతో సన్మానించారు. మండల టిడిపి అధ్యక్షుల వేముల సంజీవగౌడ్, ఉపాధ్యక్షులు సామల జగన్మోహన్‌రెడ్డి, నాయకులు టి.మహేశ్, పాటి సురేందర్‌రెడ్డి, పూస నర్సింగ్‌రావు, మద్ది రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం, దోపిడీ కేసులో నిందితుడు అరెస్టు

**శంకర్‌పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫతేపురంలో జరిగిన హత్యాయత్నం, దోపిడీ కేసులో నిందితుడిని కేసు నమోదు చేసిన పది గంటల్లోనే పట్టుకుని అరెస్టు చేశారు. ఫత్తేపురం గ్రామానికి చెందిన హన్మగల్ల బాలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు షాబాద్ మండలం దోసాడ గ్రామానికి చెందిన మాదిగ శంకరయ్య (47)ను అరెస్టు చేసినట్లు శంకర్‌పల్లి పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బాధితురాలు బాలమ్మతో ఉన్న పరిచయం మేరకు ఆమె వద్ద నుంచి గతంలో ఒకసారి పది వేల రూపాయలు అప్పుతీసుకుని రెండు నెలల తర్వాత తిరిగి ఇచ్చివేశాడు. కాగా ఈ నెల 6వ తేదీన నిందితుడు తన కుమార్తె పుట్టిన రోజు కోసమని వచ్చానని చెప్పి బాలమ్మతో కాసేపు మాట్లాడి ఆమె ఒక్కరే ఇంట్లో ఉంటున్నారని గ్రహించి పథకం వేశాడు. ఆ ప్రకారం ఈ నెల 8వ తేదీ అర్ధరాత్రి 2 గంటలకు వచ్చి బాలమ్మ ఇంటి తలుపుకొట్టి తెల్లవారింది లేవమని చెప్పాడు. నిద్రమత్తులో ఉన్న ఆమె గ్రహించకుండా తలుపుతీయడంతో లోనికి వెళ్లి ఆమెతో మాట్లాడుతూ ఆమెని కిందపడేసి ఛాతిపై భాగాన కూర్చుని దిండుతో ముఖంపై గట్టిగా అదిమిపట్టాడు. ఆమె చనిపోయిందని భావించి ఏడు గ్రాముల బంగారు చెవి కమ్మలు, మాటీలు, కాళ్లకు ఉన్న 50 గ్రాముల వెండి కడియాలు, పర్సులో ఉన్న రూ.5 వేల నగదు దోపిడీ చేసి ఇంటికి బయట తాళం వేసి పరారయ్యాడు. ఆమె భయంతో అలాగే పడుకుని తెల్లవారిన తర్వాత అందరిని పిలిచి బంధువులు, మనమరాలితో ఫోన్‌లో మాట్లాడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఈ కేసును సవాల్‌గా తీసుకుని రాజేంద్రనగర్ డిసిపి, నార్సింగ్ ఏసిపి ఆధ్వర్యంలో టెక్నికల్ సాక్ష్యాధారాలతో శంకర్‌పల్లి ఇన్‌స్పెక్టర్ టీం నేరస్తుడిని కేసు నమోదైన పది గంటల్లోనే పట్టుకుని కటకటాల్లోకి నెట్టారు.

## తహసీల్దార్ కృష్ణకు రేషన్‌డీలర్ల సన్మానం



ఘట్‌కేసర్ తహశీల్దార్ కృష్ణను శాలువాతో సన్మానిస్తున్న రేషన్‌డీలర్లు

**ఘట్‌కేసర్, ఆగష్టు 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కృష్ణను బుధవారం రేషన్ డీలర్లు సన్మానం చేశారు. ఘట్‌కేసర్ మండలంలోని పలువురు రేషన్ డీలర్లు తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు-మాజీ వార్డు సభ్యులు బూరుగు చంద్రశేఖర్‌గుప్త ఆధ్వర్యంలో సన్మానం చేసిన వారిలో సంఘం కార్యదర్శి సర్దార్‌పాష, సలహాదారు పడిగెం వెంకటేశ్వర్లు, నాయకులు సత్యనారాయణ, నాగేశ్వరరావు, అబ్దుల్‌అజీజ్‌లు పాల్గొన్నారు. ప్రజలకు చౌకధరల దుకాణాల ద్వారా అందిస్తున్న పీడీఎస్ బియ్యం సక్రమంగా అందేలా చూడాలని తహశీల్దార్ డీలర్లకు సూచించారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



సింగరేణికాలనీలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఆగష్టు 9, ప్రభాతవార్త:** హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి కోరారు. 9వ విడత హరితహారంలో భాగంగా ఘట్‌కేసర్ మున్సిపల్ 1వ వార్డుపరిధిలోని కొండాపూర్ సింగరేణికాలనీలో బుధవారం ఆయన ఇంటింటికి తిరిగి మొక్కలను పంపిణీ చేశారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆయన కాలనీలో ఆటోద్వారా మొక్కలను తీసుకువచ్చి పూలు, పండ్ల మొక్కలను ప్రజలకు అందజేశారు. నాటిన మొక్కలు సరిగి పెరిగేలా నీటిని పోసి సంరక్షించాలని ఆయన సూచించారు. వార్డు అధికారి టి.కుమార్, హెచ్‌హెచ్ సూపర్‌వైజర్ శంభుప్రసాద్, కాలనీవాసులు రాజన్న, శ్యామ్‌సుందర్, సాగర్, బ్రహ్మాచారీ, టి.రాజ్‌కుమార్, తిరుపతిరెడ్డి, నాగసాయి, ప్రేమ్‌చంద్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిసిఎల్ఎ కమిషనర్ నవీన్‌మిట్టల్‌ను కలిసిన టిజిఓస్ నాయకులు



సిసిఎల్ఎ కమిషనర్ నవీన్‌మిట్టల్‌ను కలిసిన రాష్ట్ర,జిల్లా టిజిఓస్ నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 9, ప్రభాతవార్త** సిసిఎల్ఎ కమిషనర్ నవీన్‌మిట్టల్‌ను టిజిఓస్ నాయకులు మర్యాదపూర్వకంగ కలిశారు. బుధవారం ఆయనను నగరంలోని కార్యాలయంలో కలిసి సర్వేశాఖలో బదిలీలు, రీ ఆర్గనైజేషన్‌పై దృష్టి సారించాలని ఆయనను టిజిఓస్ కలిసి విన్నవించారు. కమిషనర్ సానుకూలంగ స్పందించారని టిజిఓస్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. సిసిఎల్ఎ కమిషనర్, రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, సర్వే సెటిల్మెంట్ నవీన్‌మిట్టల్‌ను టిజిఓస్ రాష్ట్ర, జిల్లా నాయకులు కలిసి కోరారు. రాష్ట్ర టిజిఓస్ (సర్వేఅండ్ లాండ్ రికార్డ్స్) యూనియన్ అధ్యక్షులు నరహరిరావు, జనరల్ సెక్రటరీ ఎం.రాంచందర్‌లు ఆయనను కలిశారు. రాష్ట్రంలో విఆర్ఏల పోస్టుల క్రమబద్దీకరణ ప్రక్రియలో భాగంగ 420మంది విఆర్ఏలను కింది స్థాయి ఉద్యోగులు, చైన్‌మెన్‌లు నియమిస్తూ ఉత్తర్వుల జారీ చేయటం పట్ల కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. సర్వేశాఖలో ధీర్ఘకాలికంగ ఉన్న సిబ్బంది బదిలీల విషయం, డిపార్ట్‌మెంట్ రీ ఆర్గనైజేషన్ విషయాలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగ సానుకూలంగ వ్యక్తం చేశారన్నారు. సర్వే శిక్షణ అకాడమికి 14మంది కింది స్థాయి ఉద్యోగులను చైన్‌మెన్‌లను కూడ త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో యూనియన్ అధ్యక్షులు నరహరిరావు, జనరల్ సెక్రటరీ ఎం. రాంచందర్, కోశాధికారి వి.శ్రీరామ్, సభ్యులు కేశవులు, మన్నం కొండలు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న ఎంపిపి, ఎంపిడివోలు

**యాచారం, ఆగస్టు 9 ప్రభాతవార్త** యాచారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీలో ఎంపిపి కొప్పు సుకన్య భాషనిధులతో యాచారం, గండ్లపల్లి రెండు మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి గాను బుధవారం ఎంపిపి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయలక్ష్మి, సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఎఇ ఉస్మాన్, వార్డు సభ్యులు జలజ సంజీవ, వెంకటేష్, కృష్ణ, గ్రామ పెద్దలు బెల్లి రమేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బార్‌లో నాణ్యతలేని పదార్థాలు..రూ.10 వేలు జరిమానా

**ఘట్‌కేసర్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** నాణ్యత లేని పదార్థాలను వినియోగదారులకు అందిస్తున్న బార్ అండ్ రెస్టారెంట్‌కు మున్సిపల్ అధికారులు రూ.10 వేల జరిమానా విధించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్ అలీ ఆదేశాల మేరకు బుధవారం బైపాస్ రహదారిలోని ఆదర్శ బార్ అండ్ రెస్టారెంట్‌లో మున్సిపల్ సిబ్బంది తనిఖీ చేశారు. వంటశాలలో పరిశీలించగా అపరిశుభ్రంగా ఉండటం, ఆహార పధార్థాలు నాణ్యతగా లేకపోవడంతో బార్ నిర్వహకులకు రూ.10 వేలు జరిమాన విధించి వసూలు చేశారు. పర్యావరణ ఇంజనీర్ రాజేశ్, టి.ధర్మేంధర్, బిల్‌కలెక్టర్లు శివయ్య, మల్లేశ్‌లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III Addl SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.S.NO.274 OF 2023

BETWEEN:
K. PUSHPALATHA And others ...PLAINTIFFS
AND
THE TAHSILDAR, Hayathnagar Mandal And others ...DEFENDANTS
To
D-2 ALL CONCERNED

NOTICE

The Plaintiffs had filed the above suit for Declaration to declare the Plaintiffs are the Legal Heirs and successors of the Plot No.268, admeasuring 218.40 sq.mts or 261 sq.yds in Phase-4 Category-II, HUDA, situated at Sahebnagar Kalan Village, Hayathnagar Mandal, Ranga Reddy District and bounded on North: Plot No.269,Sy.no.201, South: Plot No.267, East: 65 HIG and West: 9 Meters Wide Road being the legal heirs of Late Karanam Babu Bajrang Bali who died on 25.01.2022. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 30.08.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/- O. NAVEEN KUMAR,
G. MADHUSUDHAN REDDY
Advocates
H.No.2-2-24/A/24,
D.D.Colony, Hyderabad-500 013.

## శామీర్‌పేటలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి మంత్రి మల్లారెడ్డి



శామీర్‌పేటలో ముదిరాజ్‌సంఘ భవన నిర్మాణంకు చేయూత నివ్వాలని కోరగ స్వంతనిధులు అందజేసిన మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న నాయకుల, ప్రజాప్రతినిధుల దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 9, ప్రభాతవార్త** శామీర్‌పేటలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి చేయూత నివ్వాలని రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డిని కోరగ 5లక్షల రూపాయలు తన స్వతం నిధుల నుంచి అందజేస్తున్నట్లు ప్రకటించారు. వెంటనే ముందుగా 2లక్షల రూపాయలు ముదిరాజ్ సంఘం నాయకులకు మంత్రి అందజేశారు. మరో 3లక్షల రూపాయలు అందజేస్తానని వివరించారు. బుధవారం శామీర్‌పేట నుంచి మంత్రి మల్లారెడ్డి నివాసంకు ముదిరాజ్ సంఘం నాయకులు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్ ఆధ్వర్యంలో వెళ్లటం జరిగిందన్నారు. గ్రామ ముదిరాజ్ సంఘం భవన నిర్మాణంకు మంత్రి మల్లారెడ్డి చేయూత నిస్తున్నందుకు ముదిరాజ్ సంఘం నాయకులు పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, పలువురు వార్డుసభ్యులు, నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చేయి చేయి కలుపుదాం..హరిత శోభితం చేద్దాం

-వెంకమ్మగూడలో మొక్కలు పంచిన సర్పంచ్ రజనీత



పల్లెబాటలో ఎమ్మెల్యేను సన్మానించిన సర్పంచ్ బుయ్యనీ రజనీత

**నందిగామ ఆగస్టు9,ప్రభాతార్త :**
హరితహారం...బంగారు తెలంగాణకడ మణీహారం అని చెయి చెయి కలుపుదాం ప్రతి ఒక్కరం మొక్కనాటి సంరక్షిద్దామని వెంకమ్మగూడ సర్పంచ్ బుయ్యనీ రజనీత పిలుపునిచ్చారు.బుధవారం పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్,వెంకమ్మ గూడకు వచ్చారు.తమ అభిమాన నేత గ్రామానికి చేరుకోగాని సర్పంచ్ నేతృత్వంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను ఎంపిపి ప్రియాంకలను సన్మానించి మొక్కలు అందజేశారు.పండగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి ఆగస్టు9,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కటికల చందు యాదవ్ కొని రోజుల క్రితం ఆత్మహత్య చేసుకొని మరణించాడు.ఈ విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి బాధిత కుటుంబానికి 5వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగారెడ్డి,అశోక్ రెడ్డి,కావలి జంగయ్య,ఆదర్శ యూత్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సంపంగి వెంకటేష్,బాలకృష్ణ,కాకి శివ,కాకి రాము,పర్వతాలు సిద్దు,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సిఎం సహాయనిధి వరం



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి ఆగస్టు9,ప్రభాతవార్త :**
పేదలకు సిఎం సహాయనిధి పథకం వరంగా మారిందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు.బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటపూర్ తండాకు చెందిన పాండుకు మంజూరైన 1లక్ష 50వేల రూపాయల సిఎం సహాయనిధి చెక్కు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకానినన సద్వినియోగం చేసుకోవాలని పేదలకు వరంగా సిఎం సహాయనిధి మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

-కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి



సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

**తలకొండపల్లి ఆగస్టు9,ప్రభాతవార్త :**
కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అదే విధంగా గ్రామాలలో నిర్మాణం జరుగుతున్న దేవాలయాలకు తమ వంతు సహకారం తప్పనిసరిగా అందిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.బుధవారం తలకొండపల్లి మండల బల్పు లపల్లి గ్రామపంచాయతీలో రాఘవేందర్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... .దేవాలయాలు ,ఆధ్యాత్మికతకు,సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలుగా ,ప్రజల మధ్య ఐక్యత కోసం భక్తి భావాలు మరింత పెంపొందించుకోవడానికి దోహదపడతాయని తెలిపారు.ఈ సందర్భంగా నిర్మాణం జరుగుతుననన సేవాలాల్,లింగ బస్వయ్య స్వామి,మెరమ్మ యాడి,ఆంజనేయ స్వామి దేవాలయాల నిర్మాణాలకు తన వంతు సహకారంగా 5 లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజ్యా నాయక్,దేవాలయ కమిటీ చైర్మన్ దాసు నాయక్ ,సింగిల్ విండో మాజీ డైరెక్టర్ బిచ్చ నాయక్,గ్రామ పెద్దలు లక్ష్మణ్ నాయక్,వశ్యా నాయక్,బాలు నాయక్,కిషన్ నాయక్,రవి నాయక్,బాలకృష్ణ,నరేందర్ గౌడ్,గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న సర్పంచ్, వైద్యులు

**షాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త :**
ఉచిత వైద్యశిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని దామర్లపల్లి సర్పంచ్ లింగం అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని దామర్లపల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన నాన్‌దర్‌ఖాన్‌పేట్ గ్రామంలో పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుపత్రి, వెల్స్పన్ ఫౌండేషన్ ఫర్ హెల్త్ అండ్ నాలెడ్జ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 285మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. 17మంది ఆపరేషన్ నిమిత్తం వివిధ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉచిత వైద్యశిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మంచి ఆరోగ్యానికై మంచి పోషకాలు అందించే ఆహార పదార్ధలు పండ్లు, కూరగాయాలు, పాలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు వైద్యులను సంప్రదించి వారి సూచనలు, సలహాలు పాటించాలన్నారు.ఈకార్యక్రమంలో జీఎం సురేఖ, ప్రాజెక్ట్ మేనేజర్ భద్రయ్య, పీఎంఆర్ ఆసుపత్రి డీజీఎం సుమన్‌కుమార్, నీరజ, గ్రామ కార్యదర్శి విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఆసుపత్రి వైద్యులు తదితరులు ఉన్నారు.

## యువతి అదృశ్యం

**షాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** యువతి అదృశ్యమైన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ యాదయ్యగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.... షాబాద్‌కు చెందిన యువతి చౌక 2ంపేట పుష్ప వయస్సు 25, జూలై 31వ తేదిన బ్యాంక్ పనిమీద వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లింది. రాత్రైన ఇంటికి రాకపోవడంతో చుట్టాల వద్ద, స్నేహితుల వద్ద ఎంత వెతికిన కనపడకపోవడంతో బుధవారం షాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంట్లో నుండి వెళ్లేటప్పుడు బ్లూ రంగు చీర, బ్లూ రంగు జాకీటు ధరించింది. ఎత్తు 5.4 కలర్ చామనచాయి అచూకీ తెలిస్తే షాబాద్ ఎస్‌హెచ్‌వో నెం.9440627257 తెలియజేయాలన్నారు. భర్త యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# దేశంలోనే నెంబర్‌వన్ తెలంగాణ రాష్ట్రం

-ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే
-ఊరూరా జనం బ్రహ్మరథం పలికిన వైనం



చెగూరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**నందిగామ ఆగస్టు9,ప్రభాతవార్త :**
దేశంలోనే నెంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు.ఊరూర ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేపట్టి పల్లెబాటలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట చెల్లను,కూలీపోయిన ఇళ్ల బాధితుల,రైతల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తీవ్రంగా నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని బరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వీర్లపల్లి,చెర్ల అంతిరెడ్డిగూడ,వెంకమ్మగూడ,చెగూరు ,బండోని గూడ,బుగ్గోనిగూడ,నర్స ప్పగూడ గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హలైన లబ్ధిదారులకు చెంది విధంగా పనిచేయాలన్నారు.పని చేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడు ఆదరిస్తారని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధీగా ఉండి కెసిఆర్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.పర్యటనలో భాగంగా ఐసిడిఎస్, జడ్పినిధులు సుమారు 43లక్షలతో చేపట్టనున్న అండర్ డ్రైనేజీ,సిమెంట్ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు.నర్స ప్పగూడలో వికలాంగునికి ఉచిత బస్‌పాస్ కార్డులను అందజేశారు.సమస్యలను తెలుసుకోవడానికి ఊరూర తిరిగిన ఎమ్మెల్యేకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్, ఎంపిపి ఎం.ప్రియాంక,సర్పంచ్‌లు బుయ్యనీ రజనీత,ఎం.సంతోష, జెట్టకుమార్,బండి నీలమ్మ,గోవిందు అశోక్,ఎనుగొండ రమేష్ గౌడ్,మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్, చేగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్,మాజీ చైర్మన్ విఠల్ ఎంపిటిసి ఎంకిర్యాల కళమ్మ,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి,బీఆర్ఎస్ నాయకురాలు రాజ్యలక్ష్మీ,నాయకులు బుయ్యనీ వీరేందర్ గౌడ్, బుగ్గ నర్సి oహ్మ,జంగిలి కుమార్,యాదగిరి గౌడ్,కొంగర భూపాల్,గోవింద్ శేఖర్, కార్యకర్తలు,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తులతో పేదలకు భరోసా



లబ్దిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, జడ్పీటీసీ, ఎంపీపీ

**షాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త :**
సీఎం కేసీఆర్ కులవృత్తులతో పేదకుటుంబాలకు భరోసా ఇస్తున్నారని ఎమ్మెల్యే కాలె యాదయ్య,జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలోని షాబాద్, కేశవగూడ గ్రామాల గొల్ల, కురుమలకు రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం 68మంది లబ్దిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కులవృత్తులతో సీఎం కేసీఆర్ పేదకుటుంబాలకు భరోసా ఇస్తున్నాడన్నారు. గొర్రెలకు ఇన్స్ రెన్స్ ఉంది కావున గొర్రోల కాపరులకు కూడా భీమా చేయాలని సీఎం దృష్టికి తీసుకుపోతానన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేయడంతో బంగారు తెలంగాణగా మార్చడంలో సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించాడన్నారు. నిరుపేదల అభ్యున్నతికి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా పథకాలు, ఆసరా పెన్షన్లు ఇస్తు నిరుపేదలకు అండగా నిలిచాడన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ అన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు పీసరి సతీష్‌రెడ్డి, సర్పంచ్ కవిత, మాజీ సర్పంచ్ వెంకట్‌యాదవ్, నాయకులు జడల రాజేందర్‌గౌడ్, మల్లేష్‌యాదవ్, శ్రీనివాస్, సురేష్, గొల్ల, కురుమ సంఘం నాయకులు మహేష్, నర్సింలు, మల్లయ్య, పశువైద్యాధికారి డాక్టర్ స్రవంతి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# నేడు మండల బిఎస్పీ ఆత్మీయ సమ్మేళనం

-రాష్ట్ర బిఎస్పీ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ రాక



బిఎస్పీ మొయినాబాద్ మండల పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహణకు సంబంధించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న బిఎస్పీ మొయినాబాద్ మండల అధ్యక్షుడు జీనుకుంట కాశీ విశ్వనాథ్

**మొయినాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**
బిఎస్పీ మొయినాబాద్ మండల పార్టీ ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 10 గురువారం జెపిఎల్ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్నట్లు బిఎస్పీ మొయినాబాద్ మండల అధ్యక్షుడు జీనుకుంట కాశీ విశ్వనాథ్ తెలిపారు. రాష్ట్ర బిఎస్పీ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఈ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని తెలిపారు. ఈ మేరకు బుధవారం నాడిక్కడ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో కాశీ విశ్వనాథ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర బిఎస్పీ కార్యనిర్వహణ అధికారి, రాష్ట్ర ఎన్నికల సమన్వయ అధికారి విజయరియ క్షత్రియ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి అబ్రహం లింకన్, నియోజకవర్గం అధ్యక్షుడు చందు రాజమహేంద్ర వర్మ సమ్మేళనానికి హాజరై అండగా నిలవనున్నారని తెలిపారు. ఈ సమ్మేళనంలో పాల్గొనేందుకు గ్రామ గ్రామాన ఉన్న అంబేద్కర్ వారసులు ఎస్సీ, ఎస్టీ, బిసిలు, మైనార్టీలు, అగ్రవర్ణాల్లోని పేద కార్మికులు, కర్షకులు, రైతులు, అడ్డమీది కూలీలు అంతా పెద్ద ఎత్తున తరలి రావాలని కాశీనాథ్ పిలుపునిచ్చారు. కార్పొరేట్ శక్తులకు వంతపాడుతున్న ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను తరిమికొట్టి బహుజనులంతా ఏకం కావాలని అన్నారు. బహుజన రాజ్యంతోనే అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల బిఎస్పీ ఉపాధ్యక్షుడు విక్రమ్ రాయి, మండల కార్యదర్శి నరసింహయాదవ్, బిఎస్పీ పార్టీ మాజీ అధ్యక్షుడు చేవెళ్ల ప్రవచరణ్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే వెనక్కి తీసుకురావాలి



పిఆర్‌టియు సభ్యత్వ నమోదు వారోత్సవ కార్యక్రమ దృశ్యం

**యాచారం, ఆగస్టు 9 ప్రభాతవార్త**
మండలంలోని గునగల్, మోడల్ స్కూల్, కెజిబివి, యాచారం, చింతపట్ల, నల్లవెల్లి, మాల్, నందివనపర్తి, చింతుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం పిఆర్‌టియు జిల్లా సభ్యత్వ నమోదు వారోత్సవాల సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ ఆధ్వర్యంలో 2023 సభ్యత్వ నమోదు వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317 జీవో ద్వారా బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే వెనక్కి తీసుకురావాలని, పిఆర్‌సి కమీషన్‌ను వెంటనే వేయాలని, మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఆపి రేషనలైజేషన్, పదోన్నతులు, బదిలీలు చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆగస్టు 15 లోపు చెల్లించాలని లేని పక్షంలో పోరుబాటకు సిద్దంగా ఉన్నామన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని, మరోమారు మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్స్‌కు అవకాశం కల్పించాలన్నారు. పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలన్నారు. ఎన్నికల ముందే సమస్యలన్నింటిని ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు మహేష్‌యాదవ్, గౌరవ అధ్యక్షుడు భోజయ్య, యాదగిరి,సురేష్,యాదయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తు గడువు పెంచాలి

**యాచారం, ఆగస్టు 9 ప్రభాతవార్త**
గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తులు చేసుకునేందుకు గడువును పెంచాలని రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయాల్లో కుల, ఆదాయ దృవీకరణ పత్రాలు తీసుకోవాల్సి ఉన్నందున గడువును పెంచాలన్నారు. కనీసం 15 రోజులు గడువు లేకపోతే ధరఖాస్తు చేసుకోవడం సాధ్యపడుతుందా అని ప్రశ్నించారు. గృహలక్ష్మి పథక విధి విధానాలు స్పష్టంగా ప్రకటించాలన్నారు.

## తెలంగాణ రజక సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**యాచారం, ఆగస్టు 9 ప్రభాతవార్త**
మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో తెలంగాణ రజక అభివృద్ధి స oస్థ గ్రామ కమి టీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఆ సంస్థ మండల అధ్యక్షుడు భూతరాజు దశరథ, ఉపాధ్యక్షుడు మలిగే యాదయ్య, కార్యదర్శి సామ వెంకటేష్, కోశాధికారి మల్కాపురం శివశంకర్ తదితరులు పాల్గొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా రాములిల కృష్ణ, ఉపాధ్యక్షులు బండికంటి చరణ్, బండికంటి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఐతరాజు సత్తయ్య, కార్యదర్శిగా ఐతరాజు మనోహర్, సాయి, కోశా ధికారిగా బండికంటి రాజు, గౌరవాధ్యక్షులుగా ఐతరాజు మల్లయ్య, సలహాదారులుగా బొమ్మరాజు సత్తయ్య, బండికంటి శ్రీహరి, కార్యవర్గ సభ్యులు నర్సింహ, రమేష్ తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం మండల నాయకులను గ్రామ రజకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపిన రేషన్ డీలర్లు



మంత్రిని కలిసిన రేషన్ డీలర్లు

**మహేశ్వరం, ఆగస్టు 9, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు కమీషన్లు పెంచుతున్నట్లు మంగళవారం ప్రకటించడంతో బుధవారం రంగారెడ్డిజిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని రేషన్ డీలర్లు స్థానిక మంత్రి సబితాఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా పలువురు రేషన్ డీలర్లు మాట్లాడుతూ... గత కొన్ని రోజులుగా రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని, నేడు ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించడం చాలా సంతోషంగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేశారు. క్వింటాల్ కు రూ.70 నుంచి 140 రూపాయలకు పెంచడం చాలా సంతోషంగా ఉందని, అదేవిధంగా రేషన్ డీలర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలని వారు మంత్రిని కోరారు. కరోనాతో చనిపోయిన డీలర్ల స్థానంలో వారి కుటుంబీకులకు స్థానం కల్పించాలని వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మంత్రి సబితా ఇంద్రారెడ్డికి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల రేషన్ డీలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ గొరిగె శ్రీకాంత్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



శివకుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**యాచారం, ఆగస్టు 9 ప్రభాతవార్త**
మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామానికి చెందిన యువత గొరిగె శ్రీకాంత్‌ను ఆదర్శంగా తీసుకోవాలని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, గ్రామ సర్పంచ్ చిగురింత శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి మోరుగు శివలీల అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎస్ఐ, ఎఎస్ఐ పోస్టుల పరీక్షా ఫలితాలలో వ్యవసాయ కుటుంబానికి చెందిన శ్రీకాంత్ ఎస్ఐగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఎంకెఆర్ ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణ ఇచ్చి యువత ఉద్యోగాలు సాధించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. యువత లక్ష్యసాధనకు నిరంతరం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ స్వరూప, బన్నే శ్రీశైలం, ప్రవీణ్‌గౌడ్, ఆమీర్, కరుణాకర్, కృష్ణ, వార్డు సభ్యులు అనిల్, శివ, అక్బర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

**శివకుమార్‌కు ఘన సన్మానం:**
యాచారం మండల పరిధిలోని ధర్మన్నగూడెంకు చెందిన రావుల శివకుమార్ ఇటీవల విడుదల చేసిన ఎస్ఐ, ఎఎస్ఐ పరీక్షా ఫలితాల్లో జైలర్ ఎస్ఐగా ఎంపిక కావడం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

## ఎన్నో ఏళ్ల కల నేరువేరింది : ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి ఆగస్టు9,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరైన సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023-24 అకాడమిక్ ఇయర్ విద్యను విద్యార్థులకు అందజేయాలని ప్రభుత్వం జీవో మంజూరు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నో ఏళ్లుగా కోరుకుంటున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల తలకొండపల్లి మండలానికి మంజూరు చేసిన కెసిఆర్ ధన్యవాదాలు తెలిపారు.అనంతరం తలకొండపల్లి,మిడ్జిల్ ప్రధాన రహదారిలో బ్రిడ్జిల దగ్గర మిగిలిన బిటి రోడ్డును పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్,ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పద్మ నర్సింహ సీనియర్ నాయకుడు దశరథ్ నాయక్, స్థానిక సర్పంచ్ లలిత జ్యోతయ్య,వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు ,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు



**తలకొండపల్లి ఆగస్టు9,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల ఖానాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 256/1లో గల ప్రభుత్వ భూమిని హైదరాబాద్‌లో గల మైనారిటీలకు శ్మశాన వాటిక కోసం ప్రభుత్వ ఆర్డినెన్స్ అలాడ్ చేస్తూ జీవో జారీ చేసింది.హైదరాబాద్ జంట నగరాల్లో ఉన్న ముస్లిం సోదరుల మృతదేహాలను తలకొండపల్లికి తరలించి వాటిని ఖానాపూర్ ప్రాంతంలో బొందల గడ్డలను చేసి పచ్చడి ప్రాంతాలను సర్వనాశనం చేసి గ్రామీణ ప్రాంతాలను కలుషితం చేసే కార్యక్రమం జరుగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్ వెంకట్రామ్ రెడ్డిలు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఖానాపూర్‌లో మైనార్టీలకు శ్మశాన వాటిక కోసం కేటాయించిన జీవోను మేము వ్యతిరేకిస్తున్నామని ఈ నిర్ణయాన్ని వెంటనే వెనకి తీసుకోవాలని ఆ భూమిని పేదలకు అందజేయాలని కలెక్టర్ కోరినట్లు తెలిపారు.

## ఎస్సై జాబు సాధించిన యువకుడికి సన్మానం



వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

**కొత్తూర్, ఆగస్టు 9. ప్రభాతవార్త :**
కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి, లక్ష్మి దంపతుల కుమారుడు పి.నరేందర్‌రెడ్డి ఆదివారం విడుదలైన సివిల్ ఎస్సై ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించాడు.ఎస్సై ఉద్యోగాన్ని సాధించడం పట్ల నరేందర్‌ని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్‌నాయక్ పూలమాల శాలువాతో సత్కారించి స్వీట్ తినిపించారు. ఈసందర్భంగా గోపాల్‌నాయక్ మాట్లాడుతూ.... జీవితంలో ఇంకా ఎన్నో అత్యున్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ రైతు కోఆర్డినేటర్ ఇంద్రసేనారెడ్డి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు శ్యాంసుందర్‌రెడ్డి, బాబుముదిరాజ్, రమేష్‌ముదిరాజ్, రమేష్, బుచ్చయ్య, కిషన్, ఉస్మాన్, ఆనంద్‌రెడ్డి, గణేష్‌ముదిరాజ్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి



సమావేశంలో మట్లాడుతున్న నెహ్రూ యువకేంద్ర సంఘటన్ రాష్ట్ర డైరెక్టర్ ఏ ఆర్ విజయ

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 9,(ప్రభాతవార్త):**
యువతి యువకులు అన్ని రంగాల్లో రాణించాలని నెహ్రూ యువకేంద్ర సంఘటన్ రాష్ట్ర డైరెక్టర్ ఏ ఆర్ విజయ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వనంపల్లి గ్రామ పంచాయితీలోని క్రీడా ప్రాంగనంలో ఆజాద్ కా అమృత మహోత్స వజ్రోత్సవ వేడుకల ముగింపు సామవేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమం భారత ప్రభుత్వం యువజన మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర జిల్లా పరిపాలన విభాగం పంచాయితీ రాజ్ సౌజన్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ యువత దేశ స్వాతంత్ర సమరయేదుల త్యాగాలను గుర్తించుకుని ముందుకు సాగాలని అన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అనంతరం క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహేష్ బాబు, తహసీల్దారు విజయ్‌కుమార్, ఎంపిఓ విజయ్‌కుమార్‌పాల్, ఎపిఎం రామస్వామి, సర్పంచ్ కవితా గోపాల్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు లక్ష్మారెడ్డి, దేవోజి, వినోద్‌కుమార్, సీసీలు రమేష్, స్వరూప, దేవయ్య, పంచాయితీ కార్యదర్శులు రాములు, పాండురంగాగౌడ్, పవన్ కళ్యాణ్, నరేస్‌కుమార్, కృష్ణా, దీరజ్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి నక్కర్త గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు

**యాచారం, ఆగస్టు 9 ప్రభాతవార్త**
మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్స వాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తల్లి పాల విశిష్టతను గురించి, ముర్రు పాలులో ఉండే పోషక విలువలు గురించి వివరించారు. ఆరు నెలల వరకు పిల్లలకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలల తరువాత పాలతో పాటు అనుబంధంగా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే బాలమృతంను పిల్లలకు రోజుకు 100 గ్రాముల చొప్పున తినిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తులసి, ప్రధానోపాధ్యాయురాలు ఉష. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, మంజుల, సవిత, తల్లులు పాల్గొన్నారు.



తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడుతున్న సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి

## బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**-బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్**



ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్

**కోట్‌పల్లి, ఆగస్టు 9,ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కోట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ అన్నారు. బుధవారం నాడు వికారాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మెతుకు అనంద్ సమక్షంలో బీరోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు అనంతయ్య మాజీ వార్డు సభ్యులు విఠల్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ మోనయ్య చారి, సుధాకర్ చౌదరి వారి అ ుచరులు కాంగ్రెస్ పార్టీల ుండి 20 మంది బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ...వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిదని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కంకణాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్**

**కోట్‌పల్లి, ఆగస్టు 9,ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని కంకణాలపల్లి గ్రామంలో గురువారం నాడు ఎనిమిది గంటలకు మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ అదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సి ంగ్‌నాయక్ తెలిపారు. ఈకార్యక్రమానికి మండల పార్టీ నాయకులు విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు,

## రైతులు వానాకాలం పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

**-మండల వ్యవసాయ అధికారి ఝాన్సీలక్ష్మి**



నాగారంలో పంటలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ లక్ష్మి

**ధారూర్ ఆగస్టు9,ప్రభాతవార్త :**
ప్రతి రైతు వానాకాలం పంటల వివరాలు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ లక్ష్మి సూచించారు. బుధవారం మండల పరిధిలోని నాగారం గ్రామంలో పంటలను ఏఈఓ హరిప్రసాద్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....పంటలు సాగు చేసిన ప్రతి రైతులు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. చీడపీడల నుంచి పంటలను కాపాడుకునేందుకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు,సలహాలు పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హరిప్రసాద్ గౌడ్,సంతోష్,కారోబార్ ఆనంద్,రైతులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తుల గడువు పెంచాలి

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్**



**చౌడాపూర్ ఆగస్టు9,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి గృహలక్ష్మి పథకం దరఖాస్తుల గడువు తేది పెంచాలని చౌడాపూర్ మండల తహసీల్దార్ ప్రభులుకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఎంతోమంది ప్రజలు దరఖాస్తు చేసుకునే గృహలక్ష్మి పథకానికి మూడు రోజులు సరిపోవని అవసరమైన పత్రాలు సమకూర్చడానికి ప్రజలకు సమయం ఇవ్వాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ కుమార్ తెలిపారు. ప్రజలు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ,రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,సీనియర్ నాయకులు రామ్మోహన్ శర్మ,రాము,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తు తేదీ పొడిగించాలి

**-సిపిఎం మున్సిపాలిటీ కార్యదర్శి చింతపట్ల ఎల్లేశ**



గృహలక్ష్మి పథకం దరఖాస్తు దారులతో సిపిఎం నాయకులు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
గృహలక్ష్మి దరఖాస్తు తేదీని సెప్టెంబర్ 10వరకు పొడగించాలని సిపిఎం మున్సిపాలిటీ కార్యదర్శి చింతపట్ల ఎల్లేశ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకానికి కుల,ఆదాయ ధృవపత్రాలు తప్పనిసారి అనే నిబంధనలు ఎత్తి వేయాలని, అదేవిదంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకానికి ఆన్‌లైన్లో లేద తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల అనే స్పష్ట ఇవ్వకపోదంతో ప్రజలు మీసేవ,తహసీల్దార్ కార్యాలయం వద్ద సాయంత్రం వరకు పడిగాపులు కాసి వెళ్ళి పోయారన్నారు. గృహలక్ష్మి పథకాంలో రాజకీయనాయకుల ప్రమయం లేకుండా అధికారులు నిజమైన పేదలను గుర్తించి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మున్సిపల్ కమిటీ సభ్యులు ఎర్పుల వీరేశం,బోడ యాదగిరి,స్వప్న, జయమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
మున్సిపల్ ప్రజలు గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. గృహలక్ష్మి పథకానికి గురువారంతో గడువు ముగియనున్నందున పథకం ద్వారా లబ్దిపొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని చైర్మన్ కోరారు. పోచారం మున్సిపల్‌లో 173 దరఖాస్తులు ఆందాయని తెలిపారు.

# సిరిగిరిపురం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**మహేశ్వరం, ఆగస్టు 9, (ప్రభాతవార్త) :**
మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామంలో 1కోటి 13 లక్షల రూపాయల నిధులతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు బుధవారం మంత్రి సబితాఇంద్రారెడ్డి శ్రీకారం చేశారు. 10 లక్షల రూపాయలతో నిర్మించే కమ్యూనిటీ భవన నిర్మాణానికి, 60 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, 24 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, 9 లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనమును, 10 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక పల్లె ప్రగతితో గ్రామాల్లో సమూల మార్పులు వచ్చాయని, స్వచ్ఛతకు నిలయాలుగా మారాయన్నారు. మన తెలంగాణ పల్లెలకు జాతీయ స్థాయిలో అవార్డులు రావటమే అందుకు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో 12 వేల 769 గ్రామ పంచాయతీలలో ట్రాక్టర్లు, ట్రాలీలు, ట్యాంకర్లను సమకూర్చి, నర్సరీలు, డంపింగ్ యార్డులు, వైకుంఠ ధామాలను, పల్లె ప్రకృతి వనాలు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 1 వెయ్యి 329 కోట్ల 73లక్షల వ్యయంతో వైకుంఠ దామాలను పూర్తి చేయటం జరిగిందన్నారు. అదే విధంగా రైతుల కోసం 535 కోట్ల 44 లక్షల వ్యయంతో రాష్ట్రంలో 2వేల 601 రైతు వేదికలను నిర్మించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయించారని, అదేవిధంగా అర్హులైన వారికి గృహ లక్ష్మీ పథకం కింద 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు మండల పరిషత్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి, తదితరులు

# భర్త జ్ఞాపకార్థం పర్యావరణ సేవ అభినందనీయం

**- మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్‌ను అభినందించిన ఎంపీ జోగినిపల్లి సంతోష్‌కుమార్**

**తాండూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త :**
భర్త జ్ఞాపకార్థం పర్యావరణ సేవ చేయడం అభినందనీయమని ఎంపీ జోగినిపల్లి సంతోష్‌కుమార్ అన్నారు. భర్త జ్ఞాపకంలోనూ మొక్కను పెంచుతూ పర్యావరణ స్ఫూర్తిని కలిగించిన తాండూరు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కోట్రిక విజయలక్ష్మిని గ్రీన్ చాలెంజ్ ఎంపీ జోగినిపల్లి సంతోష్‌కుమార్ అభినందిస్తూ సన్మానించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మరిన్ని సేవాకార్యక్రమాలు చేయాలని సూచించారు. మా సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఏడేళ్ల క్రితం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి భర్త కోట్రిక వెంకటయ్య అనారోగ్యంగా ఉన్న సమయంలో తన ఇంటి ముందు భర్తతో కలిసి మొక్కలను నాటారు. అయితే, వెంకటయ్య మరణానంతరం ఆయన నాటిన మొక్కను బాధ్యతగా పెంచుతూ ప్రతి సంవత్సరం కుటుంబసభ్యులు, బంధువులతో కలిసి మొక్కకు పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇటీవల రోడ్డు విస్తరణలో భాగంగా మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ఇంటిముందు ఉన్న చెట్టును అధికారులు తొలగించే ప్రయత్నం చేయగా ఆమె తాండూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తల అనుమతితో చెట్టును జాగ్రత్తగా ఇంటి ముందు నుండి తొలగించి వ్యవసాయ పరిశోధన కేంద్రంకు తీసుకువెళ్లి నాటారు. ఇటీవలే మొక్కకు 7వ జయంతిని నిర్వహించారు. భర్త జ్ఞాపకార్థంగా మొక్కను సంరక్షించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం బాటలు వేస్తున్న విజయలక్ష్మి సేవలను గుర్తించిన ఎంపీ సంతోష్‌కుమార్ హైదరా బాద్‌లోని ప్రగతి భవన్‌కు పిలిపించి అభినందిస్తూ శాలువాతో మొక్కను అందజేస్తూ ఘనంగా సత్కరించారు. గ్రీన్ చాలెంజ్ యజ్ఞంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని, మా సహాయ సహకారలు ఎల్లప్పుడు ఉంటాయని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి తనయుడు కోట్రిక శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు కోటం సిద్ది లింగం, సోషల్ వర్కర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



కోట్రిక విజయలక్ష్మిని అభినందిస్తున్న ఎంపీ సంతోష్ కుమార్.

# ఆరోగ్య తెలంగాణ దిశగా అడుగులు

**-అంబులెన్స్‌లు ప్రారంభించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**



అంబులెన్స్ లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఐదు 108ఎమర్జెన్సి అంబులెన్సులను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ అసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డయాలసిస్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్ద పీట వేస్తున్నారన్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కృపేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మెన్ అకుల యాదగిరి, వివిధ శాకల అధికారులు, ప్రజాప్రదినిధులు తదితరులు పాల్గొన్నారు.

**కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం..**

రాష్ట్ర ప్రభుత్వం రెషన్ డీలర్లకు కమీషన్ పెంచడం హరషనీయమని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలంలో నియోజకవర్గంలోని రేషన్ డీలర్లతో కలిసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిటాయిలు పంచుకున్నారు. కమీషన్ పెబడంతో రేషన్ డీలర్లు సంతోషం వ్యక్తం చేశారు. వివిధ గ్రామల రేషన్ డీలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కుల వృత్తుల లబ్ధిదారులకు న్యాయం చేయాలి

**-మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్**



కోట్‌పల్లి మండల కేంద్రంలో బీసీ కుల వృత్తుల లబ్ధిదారులకు న్యాయం చేయాలని సూపరిెంట్ కవితకు వినతి పత్రం ఇస్తున్న మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్

**కోట్‌పల్లి, ఆగస్టు 9,ప్రభాతవార్త :**
బీసీ కుల వృత్తుల లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోట్‌పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. బుధవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో బీసీ కుల వృత్తుల వారికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల సహాయం అప్లికేషన్ చేసుకున్న కులవృత్తులు కలిగిన బీసీల అందరి అప్లికేష ్ల ఫైనల్ లిస్టు లో ఉండే విధంగా చూడాలని కోట్‌పల్లి ఎంపీడీఓ కార్యాలయంలో సూపరిెంట్ కవితకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. మండల కేంద్రంలో అప్లికేషన్ చేసుకున్న కులవృత్తుల లబ్దిదారుల ు కొంతమందిని కావాలని తొలగించడం సమంజసం కాదన్నారు. బీసీ కుల వృత్తుల వారు ఉపాధి లేక పట్టణాలలో దినసరి కూలీ లుగా పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారని అలాంటి వారిని కావాలని ఫైనల్ లిస్టులో పేరు తొలగించడం ద్వారా చాలా బాధపడుతున్నారన్నారు. ప్రభుత్వం అందించే సహాయం ద్వారా మాకు జీవన ఉపాధి దొరుకుతుందని సంబరపడే లోపే అధికారుల నిర్ల క్ష్యం ద్వారా మా పేర్లు లిస్టులో తొలగించడం ద్వారా మాకు చాలా అన్యాయం చేశార న్నారు. సంబంధిత ఉన్నత అధికారుల,తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి దృష్టికి తీసుకేళ్తామని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రావిరాల ఆనంద్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి లాలప్ప బీఆర్ఎస్ పార్టీ గామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, యువజన సంఘం అధ్యక్షులు మంగలి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ఉద్యోగానికి ఎంపికైన శ్వేతకు సన్మానం

**దౌల్తాబాద్, ఆగస్టు 9 ప్రభాతవార్తః**
మండల పరిధిలోని బాలంపేట గ్రామానికి చెందిన వెంకటయ్యగౌడ్, మంగమ్మ దంపుతల కూతురు శ్వేత ఎస్సై పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఎస్సై ఉద్యోగానికి ఎంపికైంది. బుధవారం గౌడ సంఘం మండల నాయకులు ఆమె ఇంటికి వెళ్లి శాలువాలతో సన్మానించి అభినందించారు. మారుమూల గ్రామంలో పుట్టిన శ్వేత లక్ష్య సాధనతో ఎస్సై ఉద్యోగం సాధించడం హర్షించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు జనార్ధన్‌గౌడ్, మండల అధ్యక్షుడు మల్లయ్యగౌడ్, సత్తయ్యగౌడ్, మధుసూదన్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, గోపాల్‌గౌడ్, ప్రభాకర్‌గౌడ్, కాశప్పగౌడ్, సూరిగౌడ్, వెంకటయ్య గౌడ్, కొండగోపాల్, అరుణ్‌గౌడ్, శ్యాంసుందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సై ఉద్యోగం సాధించిన శ్వేతను సన్మానించిన గౌడ సంఘం నాయకులు

## బీఎస్పీ పార్టీ పటిష్టతకు సమిష్టిగా కృషి

**-బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ నర్మదకిష్టప్ప**



నూతనంగా ఎన్నికైన బీఎస్పీ మండల నూతన కమిటీ సభ్యులు

**కొడంగల్,అగష్టు 9ప్రభాతవార్త**
గ్రామస్థాయి నుంచి బీఎస్పీ పార్టీ పటిష్టతకు సమిష్టిగా కృసి చేస్తున్నట్లు ఆ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ నర్మదకిష్టప్ప అన్నారు. బుధవారం కొడంగల్ ఐబిలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో బీఎస్పీ కొడంగల్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులుగా టేకుల్‌కోడ్ బుర్రి శ్రీరాంను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అలాగే మండల ఉపాధ్యక్షులుగా అన్నారం ఎం.రవి, ప్రధానన కార్యదర్శిగా కుర్వరాములు, కార్యదర్శులుగా బుర్రి లక్ష్మణ్, రాములు, యాదప్ప, ఇస్మాయిల్ తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం అమె మాట్లాడుతు డాక్టర్ బీఆర్. అంబేద్కర్, కాన్షీరాం తదితర మహనీయుల ఆలోచనల అమలు కోసం డాక్టర్. ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో బీఎస్పీ పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. అణగారిన వర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేద్దామని తెలిపారు. కార్యక్రమంలో తాలూకా మహిళా కన్వీనర్ కుర్వ సత్యమ్మ, అన్నారం సాయిలు, యాదప్ప, వెంకటేష్, చాకలి అశోక్, ఇస్మాయిల్, గోపాల్, చంద్రప్ప, శ్యాం, నరేష్, కుర్వరాములు, నర్సి ములు, లక్ష్మణ్, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్,మంత్రి కెటిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న తండావాసులు

**మేడ్చల్, ఆగస్టు 9. ప్రభాతవార్త ః**
మేడ్చల్ మండలంలోని సైదోనిగడ్డ తండా గ్రామ పంచాయతీలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించేందుకు గాను కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి రూ. 1.70 కోటి నిధులను మంజూరి చేశారు. దీంతో బుధవారం బోయిన్‌పల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ల చిత్రపటానికి మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా తండావాసులు పాలాభిషేకం చేశారు. అనంతరం సీఎం కేసీఆర్, మంత్రులు కేసీఆర్, మల్లారెడ్డి చిత్రపటానికి తండావాసులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తండ సర్పంచ్ సుజాత కిషన్ నాయక్, ఉప సర్పంచ్ లక్ష్మణ్, వార్డు సభ్యుడు రవీందర్, కోఆప్షన్ సభ్యులు రత్తు నాయర్, శ్రీను, ఎల్ఎస్ఎస్ అధ్యక్షుడు ధన్‌రాజ్ నాయక్, నాయకులు శ్యాంలాల్, భిక్షపతి, రాజు, కిషన్, రవీందర్, శివులు, ప్రభు, కిషన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీగోడ కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి



దోబిపేట్ మహాలింగాపురంలోని గోదాము ప్రహరీ గోడ కూల్చివేసిన దృశ్యం

**శంకర్‌పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకు చెందిన దోబిపేట్ మహాలింగాపురంలోని గోదాము ఉన్న ఇంటికి నిర్మించిన ప్రహరీగోడను కూల్చి వేసిన ఘటనలో బాధ్యుడిపై చర్యలు తీసుకోవాలని సహకార సంఘం అధ్యక్షుడు బద్దం శశిధర్‌రెడ్డి శంకర్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాబార్డు వారి సౌజన్యంతో రైతులకు ఉపయోగపడేవిధంగా సర్వే నెంబర్ 237లోని 0.09 గుంటల స్థలంలో గోదాము నిర్మించామని తెలిపారు. దీనిలో భాగంగా గోదాము చుట్టు ప్రహరీగోడ నిర్మించామని తెలిపారు. గోదాము తూర్పుభాగంలో ఈ నెల 7వ తేదీన మహాలింగాపురం గ్రామ పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో ప్రహరీగోడ నిర్మించామని తెలిపారు. అయితే ఈ నెల 8వ తేదీన టి.భిక్షపతి (బుచ్చయ్య) తనకు నడిచేందుకు రోడ్డు ఉన్నదని చెప్పి నిర్మించిన ప్రహరీగోడ ముందు భాగాన్ని కూల్చి వేశాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఎమ్మెల్యే ఆనంద్‌ను కలిసిన కోట్‌పల్లి ఎస్సై స్రవంతి

**కోట్‌పల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త**
నూతనంగా వికారాబాద్ నుంచి కోట్‌పల్లి బదిలీపై వచ్చిన ఎస్సై స్రవంతి బాధ్యతలు స్వీకరించి బుధవారం నాడు వికారాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మెతుకు అనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



వికారాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మెతుకు అనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సై స్రవంతి

## ప్రజాశ్రేయస్సుకు గ్రామాలాభివృద్ధి

**-పల్లెబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**



పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కొత్తూర్, ఆగస్టు 9. ప్రభాతవార్త :**
గ్రామీణ ప్రాంత ప్రజలకు సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో తెలంగాణ సర్కార్ గ్రామాలను ఎవరు ఊహించని స్థాయిలో అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. పల్లెబాట కార్యక్రమంలో భాగంగా కొత్తూర్ మండలం తీగాపూర్ గ్రామాల్లో పర్యటించారు. తెలంగాణ సర్కార్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాలు అభివృద్ధిలో పోటీపడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివృద్ధి జరగని గ్రామాలు లేవని తెలిపారు. గత ప్రభుత్వాల హయంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను సైతం అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కుతుందన్నారు. హరితహారం కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నాటిన మొక్కలతో నేడు గ్రామాలు పచ్చదనంతో కలకలలాడుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మెన్ ఈట గణేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, రమేష్, పద్మారావు, సాయిలు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## తరుణ్ చుగ్‌ను కలిసిన శంషాబాద్ నాయకులు



**శంషాబాద్ ఆగస్టు9,ప్రభాతవార్త :**
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ తరుణ్ చుగ్‌ను శంషాబాద్ మండలం బిజెపి నాయకులు బుధవారం కలిశారు. తుక్కుగూడలో జరిగిన రంగారెడ్డి జిల్లా పదాధికారుల సమావేశంలో బిజెపి శంషాబాద్ మండలం శాఖ అధ్యక్షుడు పెద్దతుప్పర సర్పంచ్ చిటికెల వెంకటయ్య, శంషాబాద్ మండల అధ్యక్షుడు జూకల్ ఎంపిటిసి సభ్యుడు బుక్క ప్రవీణ్ కుమార్, నర్కుడ గ్రామ సర్పంచ్ శంషాబాద్ మండల బిజెపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు సునిగంటి సిద్దులు ఆయనను కలిశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిజెపి పరిస్థితిపై వివరించారు.

## శంషాబాద్ తహసీల్దార్‌గా నాగమణి



**శంషాబాద్ ఆగస్టు9,ప్రభాతవార్త :**
శంషాబాద్ మండల తహసీల్దార్‌గా నాగమణి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. శంషాబాద్ తహసీల్దార్‌గా ఉన్న శ్రీనివాస్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కార్యాలయానికి బదిలీ కాగా ఆయన స్థానంలో నాగమణి బదిలీపై వచ్చారు. పదవి బాధ్యతలు స్వీకరించిన ఆమెను జూకల్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కోడూరు సత్యానందం శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమెకు సత్యానందం శుభాకాంక్షలు తెలిపారు.

## భారీగా నల్లమందు స్వాధీనం

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త:** నల్లమందు విక్రయిస్తున్న నిందితున్ని మహేశ్వరం జోన్ ఎస్ఓటి, ఆదిభట్ల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుని నుండి సుమారు రూ.10లక్షల విలువగల 2.25కిలోల నల్లమందు (ఓపియం), ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి..రాజస్థాన్ రాష్ట్రం, బాగోర్ థాన బిల్వాడ జిల్లా బాక్లి గ్రామానికి చెందిన మహేందర్ సింగ్ ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కయంజాల్ రాంనగర్ కాలనీలో నివాసముంటున్నాడు. నిందితుడు మహేందర్ సింగ్ అదే కాలనీలో కిరాణ వ్యాపారాన్ని చేస్తు ఆర్థిక సమస్యలతో మారకద్రవ్యాలకు అలవాటు పడ్డాడు. తన నివాసంలో నల్లమందు సాగు చేస్తు అవసరమైనవారికి 10గ్రాములకు సుమారు రూ.5వేల నుండి రూ.6వేల వరకు విక్రయాలు జరిపి ప్రైవేటు వాహనాలల్లో వివిధ ధాన్యాలతో కలిపి పింపించి అక్రమ మార్గాలతో డబ్బును సులభంగా సంపాదనకు అలవాటు పడ్డాడు. మహేశ్వరం ఎస్ఓటి పోలీసులకు పక్కా సమాచారం అందడంతో ఆదిభట్ల పోలీసులతో కలిసి నిందితుడు మహేందర్ సింగ్ ఇంటిపై దాడి చేశారు. దీంతో నిందితునిపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.